కర్నూలు । నంద్యాల
వార్త
12 జనవరి , 2024 శుక్రవారం పేజీలు 4

# చిరు వ్యాపారులకు జగనన్న తోడు..

**: 14,586 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ ద్వారా రూ.29.92 లక్షలు జమ**
**: 19,645 మంది లబ్ధిదారులకు రూ.20.78 కోట్ల నూతన ఋణాలు - కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** చిరు వ్యాపారులకు జగనన్న తోడు 8వ విడత ద్వారా ఆర్థిక స్వాలంబన ఇవ్వాలనే సద్దుదేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న తోడు 8వ విడత ద్వారా జిల్లాలోని 14,586 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ రూ.29.92లక్షలు, 8వ విడత ఋణం ద్వారా రూ.20.78కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం జగనన్న తోడు పథకం 8వ విడతలో భాగంగా చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి కొత్తగా బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించడంతో పాటు, వడ్డీ రీయింబర్స్‌మెంట్ ను తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. కర్నూలు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, నగర మేయర్ బివై.రామయ్య, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి మద్దయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులు వడ్డీల ఊబిలో చిక్కుకోకుండా వారికి రూ.10 వేల ద్వారా ఆర్థికంగా చేయూతను ఇస్తుందన్నారు. లబ్ధిదారులు తీసుకున్న వడ్డీ సైతం వారికి భారం కాకూడదనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా వారి వడ్డీ భారాన్ని భరిస్తూందని తెలిపారు. వారికి అన్ని విధాలా తోడుగా నిలబడేందుకు జగనన్న తోడు పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ఖాతాల్లో నగదు జమ చేసి వారికి చేయూతను 2లో

## ఘనంగా శ్రీ జితమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం,జనవరి 11,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని జితమీంద్ర గడ్డ సన్నిధానంలో వెలసిన శ్రీ జితమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్ర భాతసేవ, నిర్మల విసర్జన సేవ,మంగళ హారతి తదితర పూజలు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు పీఠాధిపతి తప్త ముద్రధారణ చేశారు.అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.తరలివచ్చిన భక్తులను ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



# కర్నూలు వైసీపీ.. అభ్యర్థి ఎవరు..!?



**కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం రంజుగా మారింది. అధికార పార్టీ అభ్యర్థి ఎవరు అనే విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గత నెల చివరి వరకు సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు సీటు ఇస్తారన్న చర్చ జరిగింది. అయితే తాజాగా ఆయనకు సీటు లేదనే చర్చ జరుగుతోంది. మరి కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలో దిగేది ఎవరు..? ఎవరు..? అనేది ఆసక్తికరమైన ప్రశ్న. ఆ అభ్యర్థి కోసం వైఎస్సార్‌సీపీ శ్రేణులే కాక ప్రతిపక్ష పార్టీలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బలాబలాలను బట్టి తమ వ్యూహం రచించేందుకు ప్రతిపక్ష పార్టీలు ఎదురుచూస్తున్నాయి.**

**కర్నూలు, ప్రభాతవార్త :**

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో మైనారిటీలది హవా ఉందనడంలో సందేహం లేదు. మైనారిటీలు ఎవరికి పూర్తిస్థాయిలో మద్దతిస్తే వారే ఎమ్మెల్యే అనడంలో అతిశయోక్తి లేదు. ఆ ఉద్దే శంతో వైఎస్సార్‌సీపీ పార్టీ కర్నూలు నుంచి మైనార్టీ అభ్యర్థిని బరిలో దింపేందుకు పావులు కదుపుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మళ్లీ తనకే సీటు ఇస్తారని చాలా ధీమాగా కనిపిస్తున్నారు. అయితే ఐప్యాక్ మహిమ లేక చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బృందం చేసిన సర్వే మహిమనో తెలియదు మొత్తానికి హాఫీజ్‌ఖాన్‌కు సీటు ఇచ్చే విషయంలో వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఆసక్తి చూపించడం లేదని చర్చ జరుగుతుంది. అందుకు కారణం నియోజకవర్గ పరిధిలో ఆయన పట్ల ఉన్న వ్యతిరేకత అనడంలో సందేహం లేదు. అన్నింటిని మించి మైనార్టీలు చాలామంది ఎమ్మెల్యేగా హాఫీజ్‌ఖాన్ మాకు ఏం చేశాడు అని బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. అంతేకాక ల్యాండ్ మాఫియా నడిపేడంటూ ఒక చర్చ ఉంది. ఇక మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడనే అపవాదు ఉంది. మొత్తం మీద నియోజకవర్గ పరిధిలో ఆయన పట్ల వైఎస్సార్‌సీపీ కేడర్‌లోనే వ్యతిరేకత ఉందన్న చర్చ బలంగా వినిపిస్తోంది. దీంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మార్పు అనివార్యమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త వారి పేర్లు తెరపైకి వచ్చాయి. అందులో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుంచి వైసీపీలోకి వచ్చిన అహ్మద్ అలీ ఖాన్ పేరు వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అడుగంటిన సమయంలో కర్నూలు అసెంబ్లీ నుంచి అహ్మద్ అలీ ఖాన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 20 వేల పైచిలుకు ఓట్లు పొందాడని సమాచారం. దీంతో ఆయనకు వచ్చిన ఓట్లు పూర్తిగా వ్యక్తిగతమైన ఓటు బ్యాంకుగా పరిశీలకులు భావిస్తున్నారు. అంతేకాక వ్యాపారంగంలో ఆయనకు మంచి పట్టు ఉంది.

● వివరాలు 2లో





## శ్రీశైలంలో నేటి నుండి సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

: ఈఓ. పెద్దిరాజు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి11, ప్రభాతవార్త**



శ్రీశైలం మహపుణ్య క్షేత్రంలో మకర సం క్రాతి బ్రహ్మోత్స వాలు నేటి నుండి వైభవో పెతంగా నిర్వహించనున్నట్లు శ్రీశైలం దేవస్థానం ఈఓ డి.పెద్ది రాజు స్పష్టం చేసారు. కాగా గురువాం రనాడు పరిపాలన సమావేశ భవనంలో విలేఖర్ల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడిపరిచారు. ఈక్రమంలోనే వారు మాట్లడుతూ మకర సంక్రాంతి బ్రహ్మోత్స వాలను 12 వ తేది నుండి 18 వ తేది వరకు ఉత్స వాలను నిర్వహించడం జరుగుతుదందని తెలిపారు.అనంతరం క్షేత్రంలో తెలుగు వారి సంప్రదాయాన్ని ఉట్టిపడేటట్లు ఏర్పాట్లు చేయడం జరుగుతుందరి చెప్పారు.అదే విధంగా మహిళలకు ముగ్గుల పోటీలను కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శాస్త్రియయా యుతంగా,సంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్దలతో సంక్రాతి ఉత్స వాలను నిర్వహించడం అనవాయితీగా చేయడం కావున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వివరించారు.భక్తులందరిని కూడా ఈ కార్యక్రమంనకు అహ్వానించడం జరుగుతుందని అన్నారు.ఈ ఉత్స వాలలో ప్రతి ఒక్కరు పాల్గొని శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని పేర్కన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ మురళీధర్‌రెడ్డి,శ్రీశైలం ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావు,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## కర్నూలు ఎంపీగా గుమ్మనూరు

**: ఆలూరు అసెంబ్లీ ఇన్‌చార్జిగా విరూపాక్షి**
**: కోడుమూరుకు డాక్టర్ సతీష్**
**: వైఎస్ఆర్సీపి మూడవ జాబితా విడుదల**

**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంను ఎంపిక చేశారు. అదే క్రమంలో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా విరూపాక్షిని నియమించారు. ఇక కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను ఎంపిక చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ గెలుపు గుర్రాల కోసం అన్ని పార్టీలు చూస్తున్నాయి. అయితే అధికార వైసిపి గెలుపు గుర్రాలను అన్వేషించడంతో పాటు గెలవలేని గుర్రాలను పక్కకు తప్పిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సీపి నియోజకవర్గాల ఇన్చార్జిలకు సంబంధించి విడుదల చేస్తున్న జాబితాలపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఆ క్రమంలో గురువారం రాత్రి వైయస్సార్సీపి తన మూడవ జాబితాను విడుదల చేసింది. అందులో కర్నూలు జిల్లాకు సంబంధించి మూడు మార్పులు కనబరిచారు. ఇప్పటికే కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ రాజీనామాతో ఆ స్థానం నుంచి గుమ్మనూరు జయరాం పోటీ చేస్తారని చర్చ జరుగుతుంది. ఆ మేరకు వైఎస్ఆర్సిపి మూడవ జాబితాలో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జిగా మంత్రి గుమ్మనూరు జయరాంను ప్రకటించింది. అదే క్రమంలో గుమ్మనూరు ప్రస్తుతం ఉన్న ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి బోసినే విరూపాక్షిని అసెంబ్లీ ఇన్చార్జిగా ప్రకటించారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం అయిన కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా డాక్టర్ ఆదిములపు సతీష్‌ను ప్రకటించారు. ఇప్పటికే ఈ మార్పులకు సంబంధించి ప్రజల్లో అంచనాలు ఉన్నాయి. అంచనాలకు తగ్గట్టుగానే రావడం గమనార్హం. ఇది ఇలా ఉండగా జిల్లాలోని మరికొన్ని మార్పులకు సంబంధించి తరువాతి జాబితాలలో రానున్నట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే సీఎం కావాలి - ఎమ్మెల్యే

**బనగానపల్లె, జనవరి11, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగనన్ననే మళ్లీ ముఖ్య మం త్రి కావాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాలనీకి చేరుకోగానే కాలనీకి చెందిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కాలనీలో ఉన్న సమస్యలను స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ,వాలంటీర వ్యవస్థను తీసుకువచ్చారని ఆయన తెలిపారు.జగనన్న ప్రభుత్వంలో ప్రజల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని,ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుండడంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి సీసీ రోడ్లు,జలజీవన్ కింద ఇంటింటికి తాగునీరు,జగనన్న కాలనీలు,సచివాలయ భవనాలు, ఆసుపత్రుల అభివృద్ధి,రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నరన్నారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శివరామయ్య, పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,జడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్,భానుముక్కల పరపతి సహకార సంఘం ఛైర్మన్ నీలి శ్రీనివాసులు,వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్,అబ్దుల్ ఫైజ్,6వ వార్డు మెంబర్ కె.సురేష్‌బాబు, అలీహుస్సేన్, జగదీశ్వరరెడ్డి,గోపాల్,శ్రీనివాసులు,నూకల వెంకటసుబ్బయ్య, నూకల విజయ్‌కుమార్,పసుపల సుబ్బ సత్యనారాయణ,సైకిల్ షాప్ మహబూబ్ వలి,డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్,మెకానిక్ బాబు,నాగేష్, ప్రిన్స్ టైలర్ నూర్ బాషా,రియల్‌ఎస్టేట్ యూనుష్, గోరేసా,గౌండా మాబాషా,మండల అధికారు,గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచ దేశాలకు ఆదర్శం.. భారత రాజ్యాంగం..!

- జాతీయ సమైక్యతకు మార్గదర్శికం రాజ్యాంగం
- రాజ్యాంగ రచనలో డా.అంబేద్కర్ కృషి అజరామరం..
- నేడు 73వ భారత రాజ్యాంగ దినోత్సవం..

**"మన రాజ్యాంగం మనల్ని విఫలం చేయలేదు. ప్రజాస్వామ్యాన్ని అధికార క్రీడా స్థాయికి దిగజార్చి మనమే రాజ్యాంగాన్ని విఫలం చేసాం..మన ప్రజాస్వామ్యం మనందరి కోసం.. ముఖ్యంగా పేద, బలహీన, అణగారిన ప్రజానీకం కోసం పనిచేసేలా పరిస్థితుల్ని మనం పునర్నించుకోవాలి. దీన్ని సాధించాలంటే ముందు మనం మేలుకోవాలి. చేసిన తప్పుల్ని గుర్తించాలి. అంబేద్కర్ కలల్ని, స్వతంత్ర పోరాట యోధుల దార్శనికతను సాకారం చేయాలంటే ఇప్పటి నుంచైనా దిద్దుబాటు చర్యల్ని మొదలు పెట్టాలి"**

2లో

**కోసిగి, నవంబరు 25, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య పోరాట ఆశయాలుర, ఆదర్శాలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులు.. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని, పరిపాలన విధానాన్ని, ప్రజల యొక్క స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం యొక్క ఆదర్శాలను, లౌకిక, సామ్యవాద సార్వజనీన సిద్ధాంతాలకు శాసనంగా రూపొందించబడినదే "భారత రాజ్యాంగం".. స్వాతంత్ర్యానికి పూర్వమే భారతీయులకు రాజ్యాంగాన్ని రచించటానికి 299 మంది సభ్యులతో 1946లోనే 'రాజ్యాంగ సభ' ఏర్పాటయింది. భారత రాజ్యాంగ రచనకు ఎన్నికైన రాజ్యాంగ పరిషత్ వివిధ అంశాల పరిశీలనకు 22 కమిటీలను, 7 ఉప కమిటీలను ఏర్పాటు చేసింది. ఇందులో అత్యంత ముఖ్యమైన ముసాయిదా(డ్రాఫ్టింగ్) కమిటిని 1947 అగస్టు 29న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అధ్యక్షుడిగా, ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేసారు..భిన్న భౌగోళిక పరిస్థితులు, జాతులు, మతాలతో వైవిధ్యంగా ఉన్న దేశానికి చక్కటి దిశానిర్దేశం చేయడానికి ఏలాంటి రాజ్యాంగం కావాలనే విషయంపై డాక్టర్ అంబేద్కర్‌కు స్పష్టత ఉందని స్వయంగా మహాత్మ గాంధీజీ నమ్మేవారు. ఈ కారణంగానే రాజ్యాంగ పరిషత్‌లో....

## జిల్లావ్యాప్తంగా పోలీసుల అకస్మిక తనిఖీలు..!

**- శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు : జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, జనవరి 11, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి పోలీసులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీచేస్తున్న పోలీసులు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే గట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. గురవారం ప్రధాన కూడల్లో ఎలాంటి ఘటనలకు తావులేకుండా గట్టి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఘటనలకు అస్కారం లేకుండా నిర్వ హించడమే లక్ష్యమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మత్తు పదార్థాలు, మాధకద్రవ్యాల నిర్మూలన కొరకు తనిఖీలు నిర్వహిం చామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని సబ్‌డివిజన్ అద్వర్యంలో సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. పోలీస్ సిబ్బందికి ఎస్పీ సూచనలు సలహాలుః నైట్‌బీట్ తిరిగే పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచనలు, సలహాలు ఇచ్చారు. రాత్రి వేళ అనవసరంగా తిరిగే వారిపై దృష్టి ఉంచాలన్నారు. నేరచరిత్ర, అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. గస్తీతిరిగే సిబ్బంది ప్రతిఒక్కరు తప్పని సరిగా లాటిని కలిగి ఉండాలన్నారు. అనుమానితుల వేలిముద్రలను సేకరిం చాలన్నారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారని భద్రత భావాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు కృషిచేయా లనా న్నరు. రాత్రిపూట దొంగతనాలు, అల్లర్లు జరగకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట తిరిగి అకతాయిలు, మద్యం సేవించి వాహ నాలు నడిపేవారిపై నిఘా ఉంచాలన్నారు. నేరచరిత గలవారిపై అడ్రసులు, పోన్‌నంబర్లతో సహా బీట్‌బుక్‌లో పొందుపరచాలని తెలిపారు.

## గడివేములలో రోడ్డు ప్రమాదం..!



**- మహిళ మృతి**

**గడివేముల, జనవరి11, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని సినిమాహాల్ వద్ద గురువారంనాడు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చెరుకుచెర్ల గ్రామానికి చెందిన తంబలయ్య కస్తూరయ్య, భార్య పద్మావతమ్మ(58), మనవరాలు త్రిపురతో కలిసి మహానందికి వెళ్తుండగా గడివేములలోని సినిమాహాల్ వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి లారీ కింద పడడంతో పద్మావతమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. సంఘటన స్థలానికి చేరుకునన మృతురాలి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటన స్థలం వద్ద మృతురాలి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమ య్యారు. ఘటనా స్థలం వద్ద మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గ్రామంలోకి భారీ వాహనాలు రావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ధర్నా చేయగా, దాదాపు 2 గంటలు ట్రాఫిక్ జామ్ అయ్యింది. గడివేముల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పంచ నామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భారీ వాహనాల రాకపోకల వల్ల ఏవలం గడివేముల గ్రామంలో మాత్రమే ఇప్పటివరకు దాదాపు నలుగురు మరణించారని, ఇంకా ఎంతమంది ప్రాణాలు పోవాలో అని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి గ్రామంలో భారీ వాహనాలు తిరగకుండా చూడాలని, అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లుగా కనపడుతుందని,ఇంతమంది అమాయక ప్రజలు భారీ వాహనాల రాకపోకలు జరగడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో మరణిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామంలోపలికి భారీ వాహనాలు వెళ్లకుండా దారి మళ్లించాలన్నారు.

## పెరుగుతున్న కోవిడ్ పాజిటివ్ కేసులు

**కర్నూలు అర్బన్, జనవరి 11, ప్రభాతవార్తః** కర్నూలు సర్వజన వైద్యశాలలో మళ్లి పెరిగిన కోవిడ్ పాజిటివ్ కేసులు. 24 గంటల్లో 54 మందికి పరీక్షలు చేయగా 6 కోవిడ్ పాజిటివ్ కేసులు వచ్చినట్లు డాక్టర్లు తెలిపారు. జాగ్రత్తలు తీసుకోమని డాక్టర్లు హెచ్చరించినా ఆసుపత్రికి వచ్చేవారు పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వస్తున్నవారు మాస్క్‌లు, శానిటైజర్ లేకుండా రావడం కోవిడ్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అందోళన వ్యక్తం చేశారు. వచ్చే ప్రజలు తప్పకుండా మాస్ క్ పెట్టుకొని దూర దూరంగా ఉండాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఆసుపత్రికి పెషెంట్లు వారి సహాయకులు వచ్చిన వారు జాగ్రత్తగా ఉండాలని లేదంటే కోవిడ్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముందు ముందు జాగ్రత్తలు తీసుకోకపోతే కోవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉందన్నారు.



## ప్రభుత్వ భూములపై అధికారులే.. రాజకీయ డ్రామాలు...?

**: ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన భూములపై అన్యాయం**
**: దళితులను చిన్నచూపు చూసే అధికారులకు బుద్ధిచెబుతాం**
**: పేదరికంలో నలుగుతున్న పేద ప్రజల భూములు కబ్జా**
**: కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి మూలింటి మారెప్ప**



**ఆత్మకూరు జనవరి11,ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబాలకు భూమిలేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరాగాంధీ హాయంలో ఎస్సీ,ఎస్టీలకు అసైన్‌మెంట్ భూములను ప్రభుత్వం 3ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు పేదలకు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ భూములను అగ్రవర్ణాలకు చెందిన గ్రామ పెత్తందారులు ఎదెచ్చగా కబ్జాలు చేసుకోని దళితుల జీవితాలను రోడ్డున వేయడంతో రెవెన్యూశాఖ అధికారుల తీరుపై ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ మంత్రి మూలింటి మారెప్ప అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని చక్రం హోటల్ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్‌లు కుమ్మకై పేదల భూములను ఉన్నవాలకే వ్రాసి ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు. పివోటి చట్టం 1977 క్రింద అసైన్‌మెంట్ భూములను కొనుగోలు, అమ్మకాలు జరిపిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విదంగా చట్టాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో పగిద్యాల మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన సర్వే నెంబరు 321 -ఎలో 3 ఎకరాల విస్తీర్ణం భూమిని ఎస్సీ కుటుంబానికి చెందిన సగినాల మున్నయ్య పేరు మీద అసైన్‌మెంట్ భూమిని ప్రభుత్వం ఎర్రా డి-పట్టా నమునాను మంజూరు చేసిందని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఆ కుటుంబానికి న్యాయం చేసే విదంగా పోరాటం చేసేందుకు మాజీ మంత్రి మారెప్ప ఆధ్వర్యంలో రంగం సిద్దం చేస్తున్నామని వివరించారు. త్వరలోనే దళితులకు కేటాయించిన భూమిని రెవెన్యూ అధికారులు సమన్వయం చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారులు చేసే అవినీతి అక్రమాలపై బయట పెట్టక తప్పదని పత్రిక ముఖంగా హెచ్చరించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్‌లు ఒకరిపై ఒకరు మాటలు చెబుకుంటూ దళితులను కార్యాలయాల చుట్టు తిప్పుకుంటూ పేద ప్రజలను తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని ద్వజమెత్తారు. అతి త్వరలోనే ఈ విషయంపై దళితులకు న్యాయం చేసేందుకు గల్లి నుంచి డిల్లీ వరకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరుగుతుందని మాజీ మంత్రి మూలింటి మారెప్ప పత్రిక ముఖంగా తెలియజేశారు.

## విజయవంతమైన రా కదలి రా బహిరంగ సభ - మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి11, ప్రభాతవార్త:** ఇటీవలే టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆళ్లగడ్డలో నిర్వహించిన రా కదలి రా బహిరంగ సభ విజయవంతమైందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డలో నిర్వహించిన రా కదలి రా బహిరంగ సభ విజయవంతంగా ముగిసిందని ఆయన తెలియజేశారు. అదే విధంగా రానున్న ఎన్నికల్లో తేదేపా అధికారంలోకి వస్తే బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని పెద్దవెంతుర్ల ఎత్తిపోతల పథకం, జోలదరాశి రిజర్వాయర్, బనగానపల్లె బైపాస్ రోడ్డు, కోవెలకుంట్ల బైపాస్ రోడ్డులు పూర్తిచేస్తామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గుర్తు చేశారు. ఇంతేకాకుండా తేదేపా అధికారంలోకి రాగానే ఈ వైకాపా ప్రభుత్వంలో కుదేలైన నాపరాయి పరిశ్రమను ఆదుకుంటామని చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. అలాగే తేదేపా ప్రభుత్వ హయాంలో బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తే ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వినాశనం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బీసీ ఆరోపించారు. రా కదిలి రా బహిరంగ సభల ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను చంద్రబాబు నాయుడు ఎత్తిచూపుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాల పై ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే తాడేపల్లె ప్యాలెస్‌లో వణుకు మొదలైందని మాజీ ఎమ్మెల్యే బీసీ వ్యంగాస్త్రాలు సంధించారు. ఈ వైకాపా పాలనలో యువతను నిరుద్యోగులుగా మార్చారని రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కటి కూడా రాకపోగా తేదేపా ప్రభుత్వంలో హయాంలో వచ్చిన పరిశ్రమలు కూడా ఈ వైకాపా నాయకుల అవినీతికి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని బీసీ ఆరోపించారు. వైకాపా పాలన నుండి మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అదే విధంగా తేదేపా పాలనతోనే రా ష్ట్రానికి స్వర్ణయుగం వస్తుందని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ స్పష్టం చేశారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీ నాగరాజు

### ఎస్పీని మర్యాదపూర్వకరంగా కలిసిన అడిషనల్ ఎస్పీ.

**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా ఎన్. నాగరాజు బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఆయన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. నాగరాజు స్వస్థలం తిరుపతి. 1989 లో ఎస్ ఐ హోదాలో పోలీస్ శాఖలో చేరారు. ఎస్సై గా ఎక్కువ కాలం కడప జిల్లాలోని పలు ప్రాంతాల్లో పని చేశారు. 2000 సంవత్సరంలో సీఐగా పదొన్నతి పొందారు. సిఐగా కడప, ప్రకాశం జిల్లాలో పని చేశారు. 2011 లో డీఎస్పీగా పదొన్నతి పొందారు. డీఎస్పీగా సిఐడి హైదరాబాద్, తాడిపత్రి, ఎసిబి వైయస్సార్ కడప, ప్రకాశం జిల్లా దర్శి, జమ్ముల మడుగులో పనిచేశారు. ప్రస్తుతం వైయస్సార్ కడప జిల్లా, జమ్ములమడుగులో డిఎస్పీగా పని చేస్తూ ఇటీవల అడిషనల్ ఎస్పీ గా పదొన్నతిపై బదిలీ అయి కర్నూలు జిల్లాకు అడిషనల్ ఎస్పీగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అడిషనల్ ఎస్పీని పలువురు పోలీసు అధికారులు, డిపిఓ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

## ర్రాష్ఠంలోనే అత్యధికంగా యువ ఓటర్ల నమోదు - కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే యువ ఓటర్లను అత్యధికంగా కర్నూలు జిల్లాలోనే నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు.. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే యువ ఓటర్లను అత్యధికంగా కర్నూలు జిల్లాలోనే నమోదు చేయడం జరిగిందని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు.. ఈ నెల 22 వ తేదీన ఓటర్ల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని, ఇంకా సమయం ఉన్నందున అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈరోజు దరఖాస్తు చేసుకున్నట్లయితే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. ఆన్లైన్ పోర్టల్ ఏ రోజు ఫ్రీజ్ అవుతుందో తెలియదు కాబట్టి అభ్యంతరాలు ఎవ్వైనా ఉంటే ఈరోజు దరఖాస్తు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.. ఒకవేళ పోర్టల్ ఫ్రీజ్ అయిన తర్వాత అభ్యంతరాలు ఏమైనా ఉంటే వాటిని సప్లిమెంటరీ రోల్‌లో ప్రచురించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. కుటుంబ సభ్యులందరూ ఒకటే పోలింగ్ స్టేషన్లో ఉండే విధంగా చర్యలు తీసుకోమని ఇప్పటికే పలుమార్లు నియోజకవర్గ ఈఆర్ఓ లకు ఆదేశాలు జారీచేశామని, అదే విధంగా వారి నియోజకవర్గ పరిధిలోని ఓటర్ లిస్ట్‌లో డెత్ ఓటర్లు, అనమోలిస్ క్యారక్టర్‌లు లేవని, కుటుంబ సభ్యులందరూ ఒకటే పోలింగ్ స్టేషన్లోనే ఉన్నారని సర్టిఫై చేసి నివేదికలు ఇవ్వమని కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని సంబంధిత నివేదికలు ఎన్నికల కమిషన్ వారికి కూడా పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫైనల్ ఓటర్ జాబితాలో డెత్ ఓటర్లు, అనమోలిస్ క్యారెక్టర్స్ లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి మార్పులు, చేర్పులు ఉంటే నిర్దేశించిన ఫారంలో బిఎల్ఓలతో వెంటనే దరఖాస్తు చేయించుకోవాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన రావు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ మురళి, తెలుగుదేశం పార్టీ తరపున ఎల్. వి. ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరుపున జాన్ విల్సన్, బహుజన్ సమాజ్ పార్టీ తరపున అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు జగనన్న తోడు..

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా బ్యాంకుల ద్వారా ఋణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన వారికి అదనంగా 3వేల రూపాయలు మొత్తంగా రూ.13వేలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జగనన్న తోడు పథకం ద్వారా 8వ విడతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని 11,999 లబ్ధిదారులకు రూ.12.69 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో 7,647 లబ్ధిదారులకు రూ.8.09 కోట్లు మొత్తంగా రూ.20.78 కోట్ల లబ్ధి చేకూరింది. అదే విధంగా జగనన్న తోడు 8వ విడత వడ్డీ రీయింబర్స్‌మెంట్ లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 9,581 లబ్ధిదారులకు రూ.19.6లక్షలు, పట్టణ ప్రాంతాల్లోని 5,005 మంది లబ్ధిదారులకు రూ.10.2లక్షలు మొత్తంగా రూ.29.92 లక్షలు జగనన్న తోడు ద్వారా లబ్ధి పొంది సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీని లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు జగనన్న 8వ విడత రూ.20.78 కోట్లు, వడ్డీ రీయింబర్స్‌మెంట్ ద్వారా రూ.29.92 లక్షల మెగా చెక్కు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీధర్ రావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు వైసీపీ అభ్యర్థి ఎవరు...?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆయన కుటుంబానికి ఉన్న వ్యాపారాలే కాక సన్నిహితులకు కూడా వ్యాపారాలున్నాయి. దీంతో ఆ రంగం నుంచి ఆయనకు మద్దతు ఉంటుందన్న అంచనా కూడా ఉంది. అన్నింటిని మించి మైనారిటీలను ఏకతాటిపైకి తీసుకో రాగలిగిన సత్తా కొంతమేర అహ్మదా అలీ ఖాన్ కు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ అంచనాలతో ఈసారి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు చర్చ జరుగుతోంది. ఇక వైసీపీ పార్టీలో ఎస్వీ మోహన్ రెడ్డి వర్గం బలంగా ఉందనడంలో సందేహం లేదు. ఎస్వి వర్గంకు ప్రత్యేక ఓటు బ్యాంకు ఉందనడంలో సందేహం లేదు. అన్నింటిని మించి ఎస్వీ వర్గంలో మైనారిటీలు చాలామంది ఉన్నారు. దీంతో ఆయనను కూడా ఎమ్మెల్యే సీటు వరించే అవకాశాలున్నట్లు ఒక చర్చ జరుగుతుంది. అయితే ఆ సీటు మోహన్ రెడ్డికా లేక ఆయన సతీమణి విజయ మనోహరికా అనే చర్చ కూడా ఉంది. ఇక డాక్టర్ ఇస్మాయిల్.. ఆ పేరు కర్నూలు నగరంలోని మైనారిటీలకు చాలా సుపరిచితం. రెండు రూపాయల డాక్టర్గా ఆయన అందించిన సేవలు మైనారిటీలు ఇప్పుడప్పుడే మరచిపోలేరు. ఆయన లేకపోయినా ఆయన కుటుంబానికి ఆ మంచి పేరు ఉంది. దీంతో డాక్టర్ ఇస్మాయిల్ వారసులకు కర్నూలు వైఎస్సార్‌సీపీ సీటు ఇస్తారని అనుకుంటున్నారు. ముఖ్యంగా ఆయన వారసులలో ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ కానీ, ఆయన సతీమణి కానీ వైసీపీ అభ్యర్థిగా రంగంలోకి దిగవచ్చును అని మైనార్టీలలో చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా కర్నూలు వైఎస్సార్‌సీపీ పార్టీకి సిట్టింగ్ స్థానాన్ని పోగొట్టుకోకూడదని ఆ పార్టీ భావిస్తుంది. అయితే ఎవరు ఎన్ని చేసినా ఎవరు అడ్డొచ్చినా గెలుపు తనదే అన్న ధీమాలో టిడిపి యువ నాయకుడు టీజీ భరత్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. అన్నింటిని మించి భరత్ తండ్రి టీజీ వెంకటేష్‌కు ఉన్న గుడ్‌విల్ అంతా ఎంత కాదు. టీజీ వెంకటేష్ ఎమ్మెల్యే అభ్యర్థి అయితే ప్రచారంతో సంబంధం లేకుండా గెలుస్తాడు అనే స్థాయిలో ఆయనకు ప్రజల్లో గుర్తింపు ఉంది. ఆయన తనయుడుగా టీజీ భరత్ తరచుగా నగరంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. దీంతో టీజీ భరత్ పైన గెలవాలి అంటే సాధారణ అభ్యర్థులకు అసాధ్యం అనేది బహిరంగ రహస్యం. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పనితీరుతో మైనారిటీలలో వర్గాలు వచ్చాయి. వైసీపీలోని ఎస్వీ మోహన్ రెడ్డి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వైసీపీలోనే హాఫీజ్‌ఖాన్‌ను వ్యతిరేకించే గ్రూపులు రెండు నుంచి మూడు వరకు ఉన్నాయి. దీంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేసినా గెలుస్తాడు అనే నమ్మకం లేదని మైనారిటీ నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ వస్తాడా... లేక అహ్మదాలి ఖాన్ ముందు వరసలోకి వస్తాడా.. అది కాదంటే ఎస్వీ వర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి బరిలోకి దిగుతారా... కాదంటే డాక్టర్ ఇస్మాయిల్ వారసులకు వైసీపీ సీటు దక్కుతుందా... లేదంటే మరో కొత్త వ్యక్తి కర్నూలు వైసీపీ అభ్యర్థిగా ఎంపిక అవుతారా అనే చర్చ చాలా రసవత్తరంగా సాగుతోంది. ఈ చర్చకు వైసిపి విడుదల చేయబోయే నియోజకవర్గ ఇన్చార్జిల మూడవ జాబితాలో సమాధానం దొరుకుతుంది అనే భావన చాలామందిలో ఉంది.

## రాజకీయల కోసం సర్వమతాల సమేల్లమనమును విచ్చినము చేయకండి - భూమా



**నంద్యాల, జనవరి 11, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల, అంటే సర్వ మతాల సమ్మేలనము లాంటిదని అలాంటి దానిని స్వార్ధ రాజకీయాల కోసం విచ్చినం చేయవద్దని మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు. నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల గురి ంచి అసభ్య వాల్‌పోస్టులు వెలసడముతో దాని గురించి అరాతీయాలని మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మానందరెడ్డి జిల్లా రఘువీరారెడ్డి, డియస్‌పి మహేశ్వరరెడ్డిని కలిసి వినతి ప త్రము అందించారు. బుదవారము రాత్రి నంద్యాల పట్టణంలోని వైసిపికి చెందిన కొందరు వ్యక్తులు తెలుగు దేశం, జనసేన, బిజెపికి సంబందించిన నీచాతినీచము వాల్‌పోస్టులను అంటించిన విషము చిమ్మిన విషయం విదితమే . ఈవిషయాన్ని నంద్యాల మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మానందరెడ్డి కలుగజేసుకోవడము అ పోస్టులను అంటించిన వ్యక్తులను పట్టుకుని ఒన్‌టౌన్ పోలీసులకు అప్పగించడము జరిగింది. అనంతరము అ పోస్టులను తీసి వెంటనే నిప్పు పెట్టి తగులపెట్టడము కూడా జరిగింది. అనంతరము గురువారముఉదయం భూమా నంద్యాల, యస్‌పి రఘువీరారెడ్డికి, అలాగే నంద్యాల డియస్‌పి మహేశ్వరరెడ్డికి పిర్యాదు చేయడము జరిగింది. అనంతరము అక్కడే ఉన్న మీడియాతో మాట్లాడుతూ ఎవరైన రాజకీయాలు చేయవచ్చు కాని నీచాతి నీచమైన ఇలాంటి రాజకీయాలు చేయకూడదని చెప్పారు. అన్ని మతాల సమ్మేళనము నంద్యాల అని అలాంట నంద్యాల్లో వారి స్వార్ధము కోసం కులాల చిచ్చు రేపడము ఎంత వరము సమంజసమని అన్నారు చేతకాక పోతే రాజకీయాల నుండి వైదొలగాలని అయన వైసిపి నాయకులకు హితవు పలికారు. అసభ్య వాల్‌పోస్టులకు కారణమైన వారిని పట్టుని విచారించగా తాము వైసిపికి చెందిన వారమని ఒపుకోవడము కూడా జరిగిందని అయన చెప్పారు. ఇటీవల జరిగిన సాదికారిక బస్సు యాత్రలో సభలో వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అయిన శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాలను పాకిస్థాన్ ఇండియాతో పోల్చారని చెప్పారు. అందుకే ఇక్కడ మత ద్వేశాలను రెచ్చ గొట్టి రాజకీయంగా తన కుమారుడిని అందలము ఎక్కించాలని ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులు ఈ సమాజములో ఉండకూడదని హెచ్చరించారు కావును ఎపిలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలనిభూమా డిమాండు చేశారు.

## దేశ ప్రగతి పేదల అభ్యున్నతితోనే సాధ్యం..!



**హొళగుంద, జనవరి 11, ప్రభాతవార్త ;** దేశ ప్రగతి పేదల అభ్యున్నతితోనే సాధ్యమవుతుందని బిజెపి మండల అధ్యక్షులు ప్రసాద్, నేషనల్ కౌన్సి లింగ్ మెంబర్ చిదానందలు అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గురువారం పెద్దగోనెహాల్, ఎండి హళ్లి గ్రామాల్లో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తమ పేరును వాడుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రం నుండి అమలయ్యే సంక్షేమ పథకాలకు మోడీ స్టిక్కర్ వేయకుండ జగన్ స్టిక్కర్ వేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలోని 24రాష్ట్రాల్లో 68 జిల్లాలల్లోని 8500గ్రామ పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర చేపట్టి ప్రజలకు కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి వారు పొందిన లబ్ధిగురించి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి కేంద్రప్రభుత్వ సంక్షేమ లబ్ది చేకూరాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఆనంద్, మండల వైస్ ప్రెసిడెంట్ ప్రేమవర్ధన్‌రెడ్డి, యువమోర్చ ప్రధాన కార్యదర్శి చిన్న, ఎండి హళ్లి గ్రామ సర్పంచ్ సుధాకర్, లక్ష్మి, స్వామి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



**ఆలూరు, జనవరి 11, ప్రభాతవార్త :** గత 31రోజులుగా రాష్ట్రంలోని అంగన్‌వాడీ మహిళలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి అన్నారు. గురువారం పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్‌వాడీ మహిళలు వరిగడ్డి తింటూ నిరసన చేపట్టారు. ఈ సమ్మె శిబిరంలో నారాయణస్వామి, జయశ్రీలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అడుగుతున్నాము తప్ప ఎలాంటి కోరికలు కోరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మహిళలు గత 31రోజులుగా మానసిక క్షోభకు గురై రోడ్లమీదకు వచ్చి ధర్నా, నిరసనలు చేపడుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా తమ న్యాయమైన కోరికలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాకీర్, క్రిష్ణ, అంగన్‌వాడీ నాయకురాలు సుజాత, బాలరంగమ్మ, లక్ష్మీ, ప్రభావతి, వెంకటలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదాసి-మాదారి కురువలను విస్మరిస్తే అధోగతే..



**ఆదోని, జనవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న మాదాసి-మాదారి కురువలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించే ప్రయత్నం చేస్తుందని అలా చేస్తే అధోగతి తప్పదని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి సత్యపాల్ సింగ్ భాగేల్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక దేవాలయం నందు బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలకంఠ ఆధ్వర్యంలో మాదాసి కురువ-మాదారి కురువ సామాజిక వర్గం వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వివరించారు. మాదాసి కురువలకు రాజ్యాంగబద్దంగా కల్పించిన ఎస్‌సి రిజర్వేషన్‌ను అమలు చేయకుండ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు యంత్రాలుగా వాడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 7778మెమోని బూచి చూపుతూ తమ సామాజిక వర్గం వారికి ఎస్‌సి కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేయడం లేదని ఆరోపించారు. కుల ధృవీకరణ పత్రాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. మాదాసి-మాదారి కురువలు విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదాసి-మాదారి కురువ ఎస్‌సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిజెపి ఆదోని అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్, టిడిపి నాయకులు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవేంద్రప్ప, రాముడు, నాగరాజు, పరమేష్, వీరేష్, జగదీష్, శివరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వద్దే ఓబన్న జయంతి



**అవుకు, జనవరి 11, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో వద్దె వీధిలో రేనాటి వీరుడు స్వాతంత్ర సమరయోధుడు వద్దె ఓబన్న 216వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా అవుకు మండల ప్రసిడెంట్ వద్దె పుల్లయ్య మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల రేనాటి గడ్డ ప్రాంతంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సమరం జరిపిన పోరాటవీరుడు వద్దే ఓబన్న బ్రిటీష్ తెల్లదొరల గుండెల్లో దడలు పుట్టించిన రేనాటి వీరుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి సర్వసైన్యాధ్యక్షుడిగా చిన్ననాటి బాలమిత్రుడు, నమ్మిన ప్రాణస్నేహితుడు, అత్యంత పరాక్రమ వంతుడు వద్దే ఓబన్న జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో వద్దె పుల్లయ్య, రాంమోహన్, రామాంజి, నాగరాజు, సురేష్, వెంకటరాముడు, రమణ, శ్రీను, మద్దిలేటి, మళ్లీ, వెంకటేష్, ఆశోక్ మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిసిలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ-మాజీ ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల జనవరి 11 ప్రభాతవార్త :** బిసిలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామంలో జరిగిన జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం దగ్గర జ్యోతిరావు పూలే, కనకదాసు, వాల్మీకి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ర్యాలీగా పంచాయతీ కార్యాలయం వరకు వెళ్లారు. జయహో బిసి సభలో ఆయన మాట్లాడుతూ బిసిల పట్ల వైసిపి కపట ప్రేమ నటిస్తోందని, కేవలం అధికారం కోసం బిసిలను వాడుకుని వదిలేసిందని అన్నారు. బిసిలకు పెద్దపీట వేసి రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీని అన్నారు. కేవలం ఎన్నికల ముందు వైసిపికి బిసిలు గుర్తుకు వస్తున్నారని అన్నారు. జగన్ సంక్షేమం పేరుతో ముద్దుల మీద ముద్దులు పెట్టి చివరికి పిడి గుద్దులు గుద్దారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సంక్షేమంతో పాటు అభివృద్దిని కూడా కొనసాగించే సత్తా ఉన్న సీనియర్ నేతని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను అన్ని విధాలుగా అండగా ఉండి, అభివృద్ధి కొనసాగించేందుకు చంద్రబాబు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సత్రం రామకృష్ణ, పెద్ద ఎత్తున్న టిడిపి శ్రేణులతో పాటు మండల నాయకులు టౌన్ అధ్యక్షుడు రమేష్‌నాయుడు, మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, నూరఅహ్మద్, భారతం రహంతుల్లా, గాజులదిన్నె శ్రీనివాసులనాయుడు, ఫకృద్దిన్, బేతాళ బడేసాహెబ్, శ్రీధర్‌నాయుడు, రామాంజినేయులు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఫకృద్దిన్, కొండల్ షఫి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వద్దే ఓబన్న 217వ జయంతి

**నందవరం, జనవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగులదిన్నె గ్రామంలో స్వాతంత్ర సమర వీరుడు వద్దే ఓబన్న 217వ జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు గుంజ బజారి, ఉపాధ్యక్షులు భీమన్న, కోశాధికారి శ్రీను, సెక్రెటరీ నాగరాజులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. జోహార్ స్వాంతత్ర సమరవీర.. జోహార్ వద్దే ఓబన్న నినాదాలు చేపట్టారు. వద్దే ఓబన్న 1816 జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు. ఓబన్న సంచారజాతికి, వడ్డెర కులానికి చెందిన వారన్నారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా అధీనంలో ఉన్న భారతదేశంలో స్వాతంత్ర సమరయోధుడన్నారు. నొస్సం పాలెగాడు ఉయ్యలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరుకు సైన్యాధ్యక్షుడిగా వద్దే ఓబన్న ఉండేవారన్నారు. బోయలు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించి దట్టమైన అడవుల్లో సైతం కంపెనీ సైన్యాన్ని ఊచకోతకోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు అన్నారు. స్వతంత్ర వీరుడు వద్దే ఓబన్నకు తగినంత గుర్తింపు ఇచ్చి సంచార జాతి వడ్డెర కులానికే కాదు బడుగు బలహీనవర్గాలందరికి సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి జనవరి 11న వద్దే ఓబన్న జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలన్నారు. ఈసంచారజాతి స్వతంత్ర వీరుడి జన్మదిన వేడుకల్లో పాల్గొని నివాళ్లు అర్పించి అతని త్యాగాలు భావితరాలకు స్ఫూర్తి నిచ్చేలా ప్రాచుర్యం చేయాలని అందరికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాజు, నాగరాజు, ఎల్లప్ప, పంపన్న, కృష్ణ, రాము, భీమన్న, శ్రీను తదితర వద్దే కులస్థులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**వెలుగోడు, జనవరి 11, ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన వెలుగోడు మండల సర్వసభ్య సాధారణ సమావేశం యం.పి.పి. లాలం రమేష్ అధ్యక్షతన జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి అమానుల్లా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కావున అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## జగనన్న మా భాధలు చూడన్న అంగన్వాడీలు

**నందికొట్కూరు, జనవరి 11, ప్రభాతవార్త:** అన్న జగనన్న మేము 31 రోజులుగా మా న్యాయమైన సమస్యలు పరిష్కారించాలని కోరుతున్నామని మా బాధలు చూడన్న అంటు అంగన్వాడీలు ముక్త కంఠంతో వేడుకున్నారు. నిరవధిక ససమ్మెలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా సిఐటియు నాయకులు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతు పాద యాత్రలో తెంగాణ కంటే మెరుగైన వేతనాలు, గ్రాట్యూటితో పాటు ఇతర సమస్యలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పారని వాటినే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు. వెంటనే ఎస్మా జీవో ఎత్తివేసి హామీలు అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.మధార్‌బీ, శైలజ, ఉమాబేబి, వెంకటలక్ష్మి, రజియా, చంద్రకళ, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వద్దే ఓబన్న 217వ జయంతి వేడుకలు

**నందికొట్కూరు, జనవరి 11, ప్రభాతవార్త:** తొలితరం స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడు వద్దే ఓబన్న 217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం వడ్డెర సంఘం నేతల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు రాజు, శివమణి, డా.శ్రీనువాసులు, బత్తుల సంజీవరాయుడు మాట్లాడుతు ఓబన్న 1846 మే నెలలో కోవెలకుంట్లలోని ట్రెజరీని కొల్లగొట్టి ప్రజలకు డబ్బులు పంచి పెట్టాడని, 1846 అక్టోబర్ 6వ తేదీన కర్నూలు జిల్లా పేరుసోముల కొండమీద జరిగిన యుద్ధంలో వద్దే ఓబన్న వీరమరణం పొందారని వారు తెలిపారు. స్వాతంత్ర సమరయోదుడు వద్దె ఓబన్న జీవితం చరిత్రాత్మకమని, ఆయన జవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నేటితరం యువత మరియు భావితరాలవారు నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటక్రిష్ణ, నరసింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం), జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మిర్చి రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గఅధ్యక్షులు భాస్కర్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలో మిర్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ గతమూడు నెలలక్రితం గుంటూరులో మిర్చిధర రూ.35వేలు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.25వేలు ఉందన్నారు. మిర్చి పంటలో పదిరకాలు ఉన్నా బ్యాడిగి మిర్చిని మాత్రం తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం క్వింటం మిర్చిని రూ.50వేలకు కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నేటివరకు రైతులకు నష్ట పరిహారం మంజూరు చేయాలేదన్నారు. రైతులకు రూ.2 లక్షలు ఋణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మణ్ణనాయక్, రైతుసంఘం నాయకులు అబ్దుల్, మాబుసేని, ఓంకార్ నాయక్, మునిస్వామి, అనిల్, ఈరన్న నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**బేతంచెర్ల, జనవరి11, ప్రభాతవార్త:** బ్రిటిష్ వారి దాష్టీకాన్ని ఎదిరించి పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైనికాధ్య క్షులుగా వ్యవహరించిన వడ్డె ఓబన్న జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వడ్డెర సంఘం కార్యాలయం నందు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లంక సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షులు మక్కల సుబ్బరాయుడు, మండల అధ్యక్షుడు దేరంగుల సుబ్బరాయుడు, సెక్రటరీ లాలప్ప, హెచ్‌కొట్టాల సర్పంచ్ వెంకటేశ్వర్లు ఓబన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం లంక సుబ్బరాయుడు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ వారి పన్ను విధానాన్ని వ్యతిరేకించడంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైనికాధ్యక్షులుగా వడ్డె ఓబన్న చేసిన పోరాటం చిరస్మరణీయమైందన్నారు. నేడు వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఓబన్న పోరాట స్ఫూర్తితో ఐక్యమై కదిలి రావాలని వడ్డెరులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చిందుకూరు వెంకటేశ్వర్లు, పులగుమ్మి నాగేష్, బి.మురళీకృష్ణ, మద్దిలేటి, మధు, రత్నం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి11, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా)గురువారంనాడు వి.గణేష్, జిల్లేళ్ళమూడి వారిచే శివలీలలు పై ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ ప్రచన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సిరియాలుని కథ, భక్తకన్నప్ప, నత్కీరుని కథ తదితర భక్తుల గాథలపై ప్రవచనాన్ని వినిపించారు. కాగా శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజిని లాంటి ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## నాటుసారా బట్టీపై దాడులు..

**గడివేముల, జనవరి11, ప్రభాతవార్త;** మండలంలోని ఒండుట్ల గ్రామం ఊరి బయట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి నాగమణికి ఆధ్వర్యంలో ఎస్ఐ దాసునాయక్ గురువారం నాటుసారా స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 20 లీటర్ల నాటుసారాను సీజ్ చేయగా, దాదాపు 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సెబ్ పోలీసులను చూసి నాటుసారా నిర్వాహకులు పారిపోయారన్నారు. త్వరలోనే నాటుసారా నిర్వహిస్తున్న వారిని పట్టుకుని అరెస్టు చేసి జైలుకు తరలిస్తామని సెబ్ అధికారిణి నాగమణి తెలిపారు. అక్రమంగా నాటుసారా తయారు చేసినా విక్రయించినా, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు ఆదర్శం.. భారత రాజ్యాంగం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

కాంగ్రెస్‌దే ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికి సభ్యులంతా అప్పటికే న్యాయశాఖ మంత్రిగా ఉన్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ పేరును ముక్తకంఠంతో సూచించారు.. దీంతో డాక్టర్ అంబేద్కర్ 'ముసాయిదా సంఘం' అధ్యక్షుడిగా 7 మంది సభ్యులు రాజ్యాంగ రచనను చేపట్టారు.. అంతేకాక రాజ్యాంగ పరిషత్ 11సార్లు సమావేశమైంది. కమిటీల సభ్యులంతా లిఖిత, మౌఖిక రూపంలో ఇచ్చిన సూచనలను ముసాయిదా కమిటీ నమోదు చేసుకునేది. వాటిని క్రోడీకరించిన తర్వాత రాజ్యాంగ పరిషత్‌లో చర్చకు పెట్టేవారు. రాజ్యాంగ పరిషత్ ఏ అంశాన్నీ ఓటింగ్ ద్వారా ఆమోదించలేదు. ప్రతీ ప్రతిపాదనన, సమస్యపై సుదీర్ఘంగా చర్చించి, సర్దుబాటు చేసి, సమన్వయం, ఏకాభిప్రాయం ద్వారా పరిష్కరించిన తర్వాతే ఆమోదించేవారు. ఈ ప్రక్రియ ముసాయిదా కమిటి పనిని భారీగా పెంచింది. ముసాయిదా ప్రతి తయారీలో భాగంగా అంబేద్కర్ స్వయంగా 60 దేశాలకు చెందిన రాజ్యాంగాలను చదివారు. దీంతో రాజ్యాంగ సభలో జరిగిన అనేక చర్చలు, సవరణల అనంతరం సుమారు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు కష్టించి, సుదీర్ఘ మేధోమధనం తరువాత ముసాయిదా కమిటీ తయారు చేసింది. దీని వెనుక అంబేద్కర్ అవిరళ కృషి ఉంది. దీనిపై రాజ్యాంగ పరిషత్‌లో 115 రోజులు చర్చించి 2473 సవరణలతో రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ సభ 'రాజ్యాంగాన్ని' ఆమోదించింది. దీంతో అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబరు 26వ తేదినే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవటం ఆనవాయితీగా మారింది.. అయితే దీనిని 1950వ సంవత్సరం జనవరి 26వ తేదిన రాజ్యాంగాన్ని దేశ వ్యాప్తంగా అమల్లోకి వచింది.. కాగా ఇది అమలు అయ్యే నాటికి రాజ్యాంగంలో 315 అధికరణలు(ఆర్టికల్స్), 8 షెడ్యూళ్లు ఉండేవి. ప్రస్తుతం రాజ్యాంగంలో 448 అధికరణాల(ఆర్టికల్స్), 12 షెడ్యూళ్లు ఉన్నాయి.. భారతరాజ్యాంగ నిర్మాతలు భవిష్యత్తు తరాల అవసరాలను, పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ సవరణకు అవకాశం కల్పించారు. స్వాతంత్ర్య అనంతరం దేశాలు విడిపోయనట్లుగా రాష్ట్రాలు, సంస్థానాలు వేరు పడరాదనే ఆలోచనతో దేశానికి సార్వభౌమాధిపత్యం కల్పించడంలో డాక్టర్ అంబేద్కర్ కృషి మరువలేనిది. ముఖ్యంగా రాజ్యాంగంలో ఎవరికీ ప్రత్యేక అధికారాలు ఇవ్వకుండా ఏక పౌరసత్వాన్ని, అందరికీ న్యాయం లభించలనే కోణంలో ఏక న్యాయ వ్యవస్థను ఏర్పాటు చేసారు. రాజ్యాంగం దృష్టిలో దేశంలోని ప్రజలందరూ సమానమని, అందుకే ఒక మనిషి, ఒక ఓటు, ఒకే విలువ అంటూ నొక్కి చెప్పారు. ఇక అనాధిగా పీడనకు గురైన ఎస్సీ, ఎస్టీలు ప్రగతి సాధించాలంటే వారికి చట్ట సభల్లో ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని పట్టుబట్టి మరీ సాధించారు. అంటరాని తనాన్ని నిషేధించారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చదువు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉండాలని ప్రతిపాదించి వారు అగ్రవర్ణాల స్థాయికి చేరుకునేలా రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగ సవరణలలో భాగంగా 1972లో లౌకిక, సామ్యవాద అనే పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చారు. దివంగత ఇందిరాగాంధీ ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు బ్యాంకులను జాతీయం చేయటం, రాజభరణాలను రద్దు చేయడం లాంటివి రాజ్యాంగ సవరణల ద్వారా చేసిన మంచి ఫలితాలు.

## నేటి నుండి రేనుగుంట్ల రైలుగా మారనున్న డెమో రైలు

**కోవెలకుంట్ల, జనవరి 11, ప్రభాతవార్త**

దక్షిణ మధ్య రైల్దే శాఖను డెమోగా తిరుగుతున్న రైలును చిత్తురూ జిల్లా రేనుగుంట్ల వరకు నడుపుతున్నారు దీనిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నేడు లాంచనంగా ప్రారంబించనున్నారు. గతకొంత కాలంగా నంద్యాల నుండి కడప వరకు బనగానపల్లె, కోవెలకుంట్ల సంజామల, నొస్సం జమ్మలమడుగు ప్రొద్దుగూరు మీదుగా కడప వరకు డెమో రైలును దక్షణ మద్యరైల్వే శాఖ నడుపుతున్నారు. అయితే ప్రయాణికుల సౌకర్యార్థము దానిని చిత్తురు జిల్లా రేనుగుంట్ల వరకు నడుపుతు ఇటీవల జివోను విడుదల చేశారు అ సర్వీసును నేటి నుండి నడపుతుండటముతో అ ప్రాంత వాసులు తమ అనందమును వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సంసిద్ధులు కండి

– డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి



**బేతంచెర్ల, జనవరి11, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సంసిద్ధులు కావాలని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి డోన్ సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలను ఆదేశించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ నందు డోన్ సబ్‌డివిజన్ ఎస్ఐలు, సీఐలతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన పలు చర్యలను సూచించడం జరిగింది. అలాగే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామ గ్రామనా నిఘా ఉంచాలని సూచించారు. రోజుకో గ్రామం చొప్పున బస చేయడం, సున్నిత గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించడం చేయాలన్నారు. అలాగే ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు అన్ని రకాల చర్యలు ఇప్పటి నుంచే చేపట్టి ఎన్నికల నాటికి సంసిద్ధులుగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సీఐ ప్రీతమ్‌రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్‌తోపాటు డోన్ సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## కబడ్డీ కూత కాదు కుర్చీలతో బాదుడు ఆట



**నందికొట్కూరు, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం- ఆంధ్రా క్రీడా పోటీలలో గురువారం జరిగిన కబడ్డీ పోటీలో కబడ్డీ కూత పెట్టాల్సిన క్రీడాకారులు కుర్చీలు ఎత్తి ఒకరినొకరు తీవ్రంగా బాదు కోవడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆడుదాం-ఆంధ్రా పోటీలలో భాగంగా కబడ్డీ ఆట శాతనకోట వర్సస్ నాగటూరు గ్రామాలకు చెందిన క్రీడాకారులతో ఆట ప్రారంభమైంది. అయితే ఆట చివరి దశకు చేరుకునే సమయంలో అంపైర్ ఇచ్చిన ఒక పాయింట్ విషయంలో తేడా వచ్చిందని క్రీడాకారుల మధ్య మాటకుమాట పెరిగి ముష్టి యుద్ధానికి దిగి అక్కడే ఉన్న కుర్చీలతో భాదుకోవడంతో కొంత ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ విషయం పోలీసులకు తెలియడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువురిని చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం యధావిధిగా ఆటలు కొనసాగాయి. అసలు ఏమి జరిగిందని అధికారులు కాని అంపైర్లుకాని తెలిపేందుకు నిరాకరించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి పాలన : మాజీ ఎంఎల్ఏ బుడ్డా



**ఆత్మకూరు జనవరి11, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి పాలన తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జగన్ పాలనపై ప్రజలతో పాటు సొంతింటిపార్టీ ఎంఎల్ఏలు సహితలు దిక్కర స్వరం వినిపిస్తుందని అన్నారు. జగన్ ఐదేళ్ళ పాలనలో రాష్ట్రానికి చేసిన మేలు ఏమిలేదని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వాంశం, ఆరాచకం, దోపిడిలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి సృష్టిస్తున్న సునామిలో వైసిపి గల్లంతు కావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవపోతుందని దీమ వ్యక్తం చేశారు. ఆళ్ళగడ్డలో జరిగిన రా.. కదలిరా సభలతో వైసిపిలో వనుకు పుడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలో మార్పు మొదలు కావడంతో వైసిపి ఏమి చేయాలో అర్థం కానీ పరిస్థితి నెలకొందని వివరించారు. రాష్ట్రాని తెలుగుజాతిని ప్రపంచంలోనే నెంబరు వన్ స్థాయికి తీసుకెళ్లే విదంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇసుక మద్యం, భూకబ్జాలు, మైనింగ్ పేరులతో లక్షల కోట్ల దోపిడి చేయడంతో అన్ని వ్యవస్థలు కుప్పకులాయి అన్నారు. రానున్న తెలుగుదేశం పాలనలో అన్ని పరిశ్రమలకు మంచి రోజులు వస్తే భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని మాజీ ఎంఎల్ఏ బుడ్డా స్పష్టం చేశారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో అధమారుమఠం పీఠాధిపతి



**మంత్రాలయం, జనవరి 11, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని అధమారుమఠం పీఠాధిపతి శ్రీ విశ్వప్రియతీర్థులుగురువారం దర్శించుకున్నారు. వీరికి శ్రీమఠంఅధికారులు, పండితులు, విద్యాపీఠం విధ్యార్థులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## చంద్రబాబుతో జరిగిన దైవ రహస్యం ఏమిటి బ్రహ్మం అన్నా?

**నంద్యాల, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల తెలుగు దేశం పార్టీ వ్యవహారము పెను సంచలనముగా మారింది 5సంవత్సరాల పాటు పార్టీ బారాన్ని మోసి కార్యకర్తలను కాపాడుకుంటు వచ్చిన మాజీ నాయకుడుని పక్కన పెట్టి ఎన్నికల వేళ సీనియర్ అంటు చివరి అవకాశమంటు మరో వ్యక్తి ఇంచార్జి బాద్యతలు అప్పగించడము అది పెను దూమారముగా మారడముతో తెలుగు దేశం పార్టీ అదినాయకత్వము దిద్దుపాటు చర్యలకు పూనుకుంటునట్లు సమాచారము. అ నాయకుడే భూమా బ్రహ్మానందరెడ్డి. వివరాలోకి వెల్లితే తన పినతండ్రి భూమా నాగిరెడ్డి మరణాంతరము నంద్యాల అసెంబ్లీ టికెట్టు భూమా బ్రహ్మానందరెడ్డి ఇస్తు రాజకీయ అరగ్రేటము చేయించారు అ ఎన్నికల్లో తెలుగు దేశం అదకార పార్టీ కాబట్టి సర్వశక్తులు ఒడ్డి విజయపదములోనడిపించారు. అనంతరము జరిగిన 2019 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చిత్తు చిత్తుగా ఒటమి చెందినది. అందులో బాగంగా నంద్యాలో కూడా ఒటమి చెందినది. అయితే అప్పటి నుండి పార్టీ ఇంచారి జ్జ గా బ్రహ్మానందరెడ్డి కొనసాగుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న వేళ ఈయన అన్నీ తానై తన బుజాలపై వేసుకునిచ పార్టీని బ్రతికించారు. మున్సిపాల్టి, మండల పరిషత్, సర్పంచు ఎన్నికల్లో కూడా ఈయన అదికార వైసిపితో పోరాటము చేస్తు పార్టీని బ్రతికించాడు. అయితే 2023 నవంబములో ఈయనను కాదని పార్టీ సీనియర్ నాయకుడు యంయండి ఫరూక్ ఇంచారి జ్జ బాద్యతలు అప్పగించారు. దీనితో భూమా అలక పాన్పు వహించారు. తన వర్గం అంతా రాజీనామా చేయడానికి సిద్ధపడ్డారు. కాని కొందరుసీనియర్ల సలహా మేరకు దానిని ఉప సంహరించుకున్నారు. నూతన ఇంచారి జ్జతో కలిసి పార్టీ కార్యక్రమాలు చేసేప్రసక్తి లేదని తెగేసి చెప్పారు. అనంతరము అదిష్టానము నుండి గత ఏడాది చివరలో పిలుపు రావడమఉ అక్కడికి వెళ్లి రావడము కడా జరిగింది. అన ంతరము పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా చేపట్టుతున్నారు. ఇలాంటి తరుణంలో ఈనెల 9వ తేదిన తన సొంత నియోజకవర్గం, జన్మభూమి అయిన అళ్లగడ్డలో నారాచంద్రబాబు నాయుడు బారీ బహిర ంగ సభ నిర్వహించారు. అయితే అందరు అనుకున్నారు బ్రహ్మం రా కదలిరా సభకు కదలి రాదని కాని అందరి ఊహలను తలక్రిందులు చేస్తు కదలి వచ్చి పార్టీ అద ్యక్షుని కలిసి ఉత్సాముగా పుష్పగుచ్చము అందించి స్వాగతము కూడా పలికారు. అనంతరము సభలో రెండు సార్లు ముగిసిన పిదప అదినాయుడికి కనుసైగలతో పిలువడము భూమా బ్రహ్మం కారువద్దకు వెళ్లడము జరిగింది. అక్కడ భూమా చెవిలో బాబు గుస గుసలు అడినట్లు తెలుస్తోంది. అది గుసగ గుసల రహస్యం ఏమిటిని పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. అ రహస్యము గురించి బయట పట్టలేదు. బహిరంగముగా ఎందుకు చెప్పలేదు. అసలు గుస గసలకు అర్థమేమిటి సందినా? సమరమా? బాబు భూమాతో ఏమి మాట్లాడారు ఇది అటు ఫరూక్ వర్గంలోను ఇటు తన సొంత కార్యకర్తలోను టెక్షన్ టెక్షన్‌గా ఉంది. నంద్యాల టికెట్టు గురించా. లేక ఇతర విషయాలపైనా? సభముందు, సభముగిసిన పిదప మూడుసార్లు ఏమి మట్లాడారు? టికెట్టుపై భరోసా ఇచ్చారా? సభ ముగిసిన పిదప భూమా భుజముపై చెయ్యి వేసి మరీ అభయ ఏమని ఇచ్చాడు? సందినా సమరమా? ముఖ్యంగా తిరిగి నంద్యాల ఇంచార్జిని మార్పు ఇక్కడ జరుగుతున్న



వ్యహారాన్ని బాబు పూర్తి ంగా అర్థము చేసుకున్నాడా? బాబు సర్వేల్లో నిజము తేలిందా? నంద్యాలల్లో ఫరూక్, భూమాల బలా బలాలు గురించి అరాతీశారా? బహిరంగ సభలో రెండు సార్లు మాట్లాడి భూమాకు బాబు శుభవార్త చెప్పాడా? సభ అనంతరము కారు వద్ద గుస గుసల అర్థము దైవరహస్యమా;? అసలు అ దైవరహస్య ఏమిటి మహానుబావా? గత 30సంవత్సరాల క్రితము విడుదల అయిన చిరంజీవి సినమా యముడికి మొగుడలో యమదర్మరాజు చాలా మార్లు మానవా? దైవరహస్యం దైవరహస్యం అటు పలికిన మాటలు లాగా మంగళవారము కారువద్ద బాబుకు భూమాకు జరిగిని గుస గుసలు దైవరహస్యం లాగా ఉన్నాయని చెప్పావచ్చు అందుకే సందియత్నమా? లేక సమరమేనా? అనేది వేచి చూడాల్సిందే?

## అభివృద్ధి చేసిన దమ్మున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, జనవరి 11, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపెడుతుందని కేవలం గ్రాఫిక్స్, జిమ్మీకులపై అధారపడిన ప్రభుత్వం కాదని అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు అభివృద్ధి జరగలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల వన్‌టౌన్ నుండి షాలిమార్ మసీదు వరకు రూ.26 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజిలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే అయినప్పటి నుండి ఓల్డ్‌టౌన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని నిజ నిజాలు టిడిపి వారు తెలుసుకోవాలన్నారు. ధనికుల మాటలే నిజమని ప్రతిపక్ష టిడిపి నాయకులు నమ్ముతున్నారన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచిన వైసీపీ ప్రభుత ్వమని తెలిపారు. అభివృద్ధిపై ఏ పేదలను అడిగినా తెలుస్తోందన్నారు. ఓల్డ్‌టౌన్‌లో ఇప్పటివరకు రూ.2 కోట్లతో సెంట్రల్ రోడ్డును నిర్మించామని త్వరలో మరో రూ.40 లక్షల పనులకు టెండర్లు ఓపెన్‌కావడం జరిగిందని తెలిపారు. ఓల్డ్‌టౌన్ ప్రాంతంలోని అన్నివార్డుల్లో అంతర్గత రోడ్లు నిర్మించామని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు వాట్సాప్, సోషల్ మీడియాను వదిలేసి వాస్తవాలను చూస్తే అర్థం అవుతుందన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలంటే పేదవాడల్లో తిరిగి వారి కష్టాలు కన్నీళ్ళను తెలుసుకోవాలని ఆ కన్నీళ్లు తుడిచివారు ఏవరో గ్రహించాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో నేడు గర్వంగా అభివృద్ధి జరిగిందని తెలిపారు. నంద్యాలను మోడల్ టౌన్‌గా మారుస్తు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మెడికల్ కళాశాల, ఐఐటి కళాశాల, ప్రభుత్వ బాలికల కళాశాల, ఏపి మోడల్‌స్కూల్, ప్రభుత్వ అసుపత్రి అదనపు బ్లాకుల నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇంత పెద్ద అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నంద్యాల నియోజకవర్గం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న మూడు నెలల్లో నంద్యాల పట్టణంలోని వార్డు వారిగా తాము ఎంత మేరకు అభివద్ధి చేశామో పత్రికలు, మీడియాముఖంగా తెలియజేస్తామన్నారు. నంద్యాల ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్‌ల సమిష్టికృషితో అభివృద్ధి చేపడతామన్నారు. తాను అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా తనకున్న అనుభవంతో భవిష్యత్తులో రెట్టింపు నిధులు తీసుకువచ్చి నంద్యాల రూపురేఖలు మార్చేందుకు కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు షాదిక్‌బాష, సలాం బాషా, అరిఫ్ నాయక్, తబ్రేజ్, కో-అప్షన్ సభ్యులు సలాముల్లా, సుబ్రమణ్యం, మునయ్య, నాగరాజు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దీక్షలో స్పృహతప్పి పడిపోయిన అంగన్‌వాడి



**పెద్దకడబూరు, జనవరి 11, ప్రభాతవార్త:** తమ డిమాండ్లను పరిష్కరించి వేతనాలు పెంచాలని గత నెల రోజులనుండి దీక్షలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడిలు గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని తహశిల్దార్ కార్యాలయం ముందు దీక్షచేస్తున్న థెరీసమ్మ అనే అంగన్‌వాడి కార్యకర్త స్పృహతప్పి పడిపోయింది. దీంతో అంగన్‌వాడిలు అందోళన చెందారు. వెంటనే అందుబాటులో ఉన్న డాక్టర్ల వద్దకు తీసుకెళ్ళి వైద్యం చేయించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నేతలు నరవ రమాకాంత్‌రెడ్డి, ఆంజనేయులు, అంజి, నరసన్న, బొగ్గుల నరసన్నలు అంగన్‌వాడిలను పరామర్శించారు. ఈసందర్భంగా రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్‌వాడిల బాధలు కనబడడంలేదా అంటూ ప్రశ్నించారు. మహిళలు నెలరోజులనుండి రోడ్లపై జీతాలు పెంచాలంటూ అందోళన చేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. వారి సమస్యలు పరిష్కరించేది పోయి దీక్షలు విరమించాలని దౌర్జనంగా సూపర్‌వైజర్‌లతో నోటీసులు జారీచేయడం సిగ్గుచేటన్నారు. దీనిని టిడిపి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించని వైసిపి ప్రభుతా ్వనికి వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్పాలన్నారు. టిడిపి అధికారం చేపడితే ప్రతి అంగన్‌వాడి కార్యకర్తకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. సిఐటియు నాయకులు తిక్కన్న, పరమేష్ అధిక సంఖ్యలో అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**మాజీ మంత్రి మారెప్ప, మాజీ గ్రంధాలయ చైర్మన్ బాలన్న**



**ఆత్మకూరు జనవరి11, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఉమ్మడి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ గ్రందాలయ చైర్మన్ బాలన్నలు తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు అభ్యూన్నతికి ఎంతో తోడ్పాటును అందించిందని గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు, భూ పంపిణి కార్యక్రమాలు ఎస్సీ కార్పోరేషన్ రుణాలు, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎన్నో అమలు చేసి ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వివరించారు త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి వైఎస్ షర్మిల బాధ్యతలు చేపట్టబోతుందని వివరించారు. రాబోయే 2024 ఎన్నికల్లో 170 అసెంబ్లీ స్థానాలలో ఎంఎల్ఏ అభ్యర్థులను బరిలో నిలిచే విదంగా కసరత్తు మొదలైందని తెలియజేశారు. ఎస్సీ నియోజకవర్గాలలో మాజీ గ్రంధాలయ చైర్మన్‌ను బాలన్నను ఎంఎల్ఏ అభ్యర్థిగా ఆశీర్వదించే విదంగా నియోజకవర్గ ప్రజలు తమ మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. గతంలో శ్రీశైలం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో శాశ్విత మైన పనులు చేపట్టడం జరిగిందని మాజీ గ్రంధాలయ చైర్మన్ బాలన్న తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జిల్లాలో అన్ని విదాలుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విదంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు.

## చిరు వ్యాపారులకు జగనన్న తోడు అండగా నిలబడుతోంది

**– జిల్లాలో జగనన్న తోడు కింద రూ.31.55లక్షల రుణాలు..**

**– రూ.14.96కోట్ల వడ్డీ రీఎంబర్స్‌మెంట్ జమ**




**నంద్యాల, జనవరి 11, ప్రభాతవార్త:**

చిరువ్యాపారులకు జగనన్న తోడు అండగా నిలబడుతోందని జడ్పీ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి సలహదారుడు హబీబుల్లా, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డిలు పేరొ ్కన్నారు. గురువారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 8వ విడత ద్వారా 14763మందికి రూ.31.55లక్షల రుణాలు, 14142మంది లబ్ధిదారులకు ర.14.96కోట్ల వడ్డీని రీఎంబర్స్‌మెంట్ ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న జగనన్న తోడు ఆర్థిక సాయాన్ని చిరువ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని చిరువ్యాపారులు, సాంప్రదాయ చేతుల వృత్తుల వారికి జగనన్న తోడు ఆసరాగా ఉంటుందన్నారు. ఇతరుపై ఆధారపడకుండా స్వయంవృద్ధి సాధించి మరొకరికి ఉపాధి కల్పిస్తున్న చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి జగనన్న తోడుగా అండగా నిలబడుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

## రానున్నది చంద్రన్న పాలనే- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి



**లింగాల(కోవెలకుంట్ల) జనవరి 11, ప్రభాతవార్త :** రాక్షస పాలనకు చమరగీము పాడన్ను ప్రజలు వచ్చేది చంద్రన ్న పాలననే ని మాజీ యంయల ్ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. గురువారము కోవెలకుంట్ల మండలంలోని లింగాల గ్రామంలో మాజీ యంపిటిసి నాయుడు అద్వర్యలో బాబు షూర్టిభవిషత్తే గ్యారెంటీ కార్యక్రమాన్ని బిసి నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది చంద్రన్న పాలనే అన్నారు. గత 5సంవత్సరాల క్రితము ఏదతో చేస్తామని గొప్పలు చెప్పిన జగన్ అన్ని విదాల ప్రజలను మోసము చేశారని చెప్పారు. నవరత్నాల పేరుతో అన్నింటికి కోత విదించి దోచుకున్నారని చెప్పారు. బాబు పాలన వస్తే అందరికి న్యాయం జరుగుతుందని చెప్పారు. మీరందరు ఉచితంగా బస్సుల్లో ప్రయాణము చేయవచ్చని మహిళలకరు భరోసా ఇచ్చారు అలాగే 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500అర్థిక సహాయం అందించడము జరుగు తుందని చెప్పారు. మీ పిల్లల బంగారు భవిషత్తుకు బాబు బాసటగా నిలుస్తారని చెప్పారు. అందుకే మీరందరూ అశీర్వదిస్తే చంద్రన్న పాలన తప్పక వస్తుందని బిసి చెప్పారు. ఈ కార్యక్రమమలో డాక్టరు పేరా శ్రీదరరెడ్డి, వల్లంపాడు సర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిజం తెలిసింది..న్యాయం గెలిచింది - టీడీపీ లీగల్ సెల్



**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై నమోదైన మూడు కేసులలో ఏపీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తరాలు జారీ చేసింది. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని కర్నూల్ జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కె ఈ జగదీశ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం లో వైఎస్ఆర్సిపి పార్టీ కనుమరుగు కావడం తథ్యమని తెలిపారు. లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అది నాయకుడి ప్రవర్తన చూస్తుంటే అసలు ప్రజాస్వామ్యం మీదకానీ, చట్టాల మీదకానీ, ప్రజలమీదకానీ, ఏమాత్రం గౌరవం గాని, ప్రేమ గాని, అభిమానం కానీ, లేవని అతనికి తెలిసిందల్లా దొచుకో దాచుకో, ఇదేమని ప్రశ్నించిన వారిని అక్రమ కేసులు బనాయించడం ఇది ఎంతో కాలం కొనసాగదని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ భట్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారిపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన నిజం నిప్పులాంటిదని అందుకే ఈ మూడు కేసుల్లో చంద్రబాబు గారికి హైకోర్టు వారు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ఎందుకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు నాగభూషణం నాయుడు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్వీ ప్రసాద్ నగర కార్యదర్శి శంకర్ సింగ్, మాజీ ప్రభుత్వ న్యాయవాది నాగముని, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మోహన్ బాబు, సీనియర్ న్యాయవాదులు వెంకట్రావు మాదన్న తదితరులు పాల్గొన్నారు

## ముస్లింలు సంఘటితంగా ఉండి అభివృద్ధి చెందండి



**బనగానపల్లె, జనవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రముఖ న్యాయవాది అబ్దుల్ ఖైర్ కార్యాలయంలో బనగానపల్లె ముస్లిం మైనార్టీ సోదరులు పాత్రికేయుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రముఖ న్యాయవాది, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్, ఎవరెస్ట్ బాబు, సైకిల్‌షాప్ మహబూబ్ వలి, అబ్దుల్ ఫైజ్‌లు మాట్లాడుతూ ఈనెల 12వ తేదిన శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్ నందు సాయంత్రం 6గంటలకు ప్రఖ్యాత, వ్యాఖ్యత పీస్ మెసేజ్ ఫౌండేషన్ ఫౌండర్ బ్రదర్ సిరాజ్ రెహమాన్ ముస్లింల పురోగతి ఎప్పుడు ఎలా అనే సామాజిక అంశాల మీద బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీన్ని బనగానపల్లె నియోజవర్గం లోని ముస్లిం సోదరసోదరీమణులు అందరు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ముస్లింలు విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో వెనుకబడి ఉండడాన్ని అలాగే సామాజిక, ఆర్థిక స్థోమతల్లో ముస్లింలు చాలా వెనుకబడి ఉన్నారని దీన్ని ఎలా అధిగమించాలి, ఎలా ముందుకు పోవాలి అనే సామాజిక అంశాల మీద సమావేశం ఉంటుందని వారు తెలిపారు. ఈ సమావేశం ఏ పార్టీలకు సంబంధించిందికాదని ముస్లిం సోదరులు సామాజికంగా ఎలా అభివృద్ధి చెందాలనే అంశాల మీదనే బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కావునా నేడు జరిగే ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా మైనార్టీసెల్ కార్యదర్శి పెద్దన్న, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, సాధక్, సునార్ ఎగ్బాల్, మర్కస్ మజిద్ ప్రెసిడెంట్ జాబీర్‌బీన్ అబ్దుల్లా, సయ్యద్ భాయ్, మాలిక్, గౌండా మహబూబ్ బాషా, గౌండా వలి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై అకస్మిక దాడులు



**అవుకు, జనవరి 11, ప్రభాతవార్త:** అవుకు మం డలంలోని పిక్కిళ్ళపల్లి తాండ గ్రామ శివారులో నాటుసారా బట్టీ కలిగి ఉందన్న సమాచారం మేరకు గురువారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి దౌలత్‌ఖాన్ అధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు నంద్యాల డివిజన్ అడినల్ ఎస్పీ వెంకటరాముడు పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈదాడుల్లో 10 లీటర్ల నాటుసారాను, సుమారు 900 లీటర్ల బెల్లం ఊటను ధ్వసం చేసినట్లు తెలిపారు. ఈసందర ్భంగా అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు మాట్లాడుతూ ఏవరైనా నాటుసారాను తయారుచేసినా రవాణా చేసినా, విక్రయం చేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు కేసులు ఉన్నవారిపై ప్రవర్తనలో మార్పురాకపోతే పిడియాక్టు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్యూరో అధికారులు పాల్గొన్నారు.

## నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మద్దికెర, జనవరి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో 6కి.మీల దూరంలో కొలువైన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గురువారం దర్శించుకున్నారు. అమావాస్య కావడంతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు భాజాభజంత్రీలతో ఆలయంలోకి స్వాగతం పలికి స్వామి వారి ప్రదక్షిణలు చేయించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మద్దికెర పంచాయతీ సలహాదారుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాళ్లందరికి కేంద్ర పథకాల లబ్ది చేకూరాలి

:- కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ బగేల్



**తుగ్గలి, జనవరి 11, ప్రభాతవార్త :** ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరాలన్న ఉద్దేశ్యంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర చేపట్టడం జరిగిందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ బగేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పగడిరాయి గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయనకు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్‌గౌడ్ కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పోషన్ అభియాన్ పిఎం ఆవాస్ యోజన, సుకన్య సమృద్ధి యోజన తదితర రాష్ట్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ సహాయక మంత్రి ఎస్పీ సింగ్ బగేల్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రగతి పేదల అభ్యున్నతి ద్వారానే సాధ్యపడుతుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు గ్రామాల్లో పేదప్రజలందరికి తెలియజేసి ఎవరికైనా అందకుంటే వాటి లబ్ధి చేకూర్చుడానికి వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రభుత్వం చేపట్టిందన్నారు. అలాగే రైతు సంక్షేమానికి భరోసా కార్యక్రమాలు, చారిత్రక దేశాలను పునరుద్దరణ అంకుర భారతం ప్రగతి ప్రధానంగా దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రగతి వివరాలను ఆయన తెలియజేశారు. అనంతరం కేంద్రప్రభుత్వం పంపిణీ చేసిన 2024క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిసిఈఓ, ఆర్డీఓ రామలక్ష్మి, తహశీల్దార్ రవి, ఎంపిడిఓ సావిత్రి, హౌసింగ్ డిఈ విజయ్‌కుమార్‌తో పాటు ఆయా శాఖల ఉద్యోగులు, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ రంజిత్ కర్ని, మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, మండల ఉపాధ్యక్షుడు టైలర్ లక్ష్మన్నతో పాటు మరింతమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.